# సాక్షి 24/7

తూర్పుగోదావరి

బుధవారం 28-3-2018


## ● ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

జేఎన్‌టీయూకే క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి విద్యార్థులు ఆటపాటలతో, నృత్యాలతో ఉత్సాహంగా సందడి చేశారు. శాస్త్రీయ నృత్యాలతోపాటు, ఆధునిక నృత్యాలతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కుర్రకారులో జోష్ తెచ్చాయి.

- సాక్షి, కాకినాడ



నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థులు



ఉత్సాహంగా సందడి చేస్తున్న విద్యార్థులు

## షార్ట్ ఫిల్మ్ విజేతలకు బహుమతి ప్రదానం

బాలాజీచెరువు: డాక్టర్ డీవీ రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ విజేతలకు మంగళవారం జేఎన్‌టీయూకేలో బహుమతులు ప్రదానం చేశారు. ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా అవయవ దానంపై అవగాహన కల్పిస్తూ తీసిన షార్ట్ ఫిల్మ్‌ల విజేతలకు జేఎన్‌టీయూకే కళాశాల ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాదరాజు చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. డాక్టర్ కె.సుధాకర్ (జన్మదినం) ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ప్రవీణ్‌కృష్ణ (ఎ న్యూ లైఫ్) ద్వితీయ బహుమతిగా రూ.25 వేలు, కేవీ చౌదరి (మానవత్వం పరిమళించే) తృతీయ బహుమతిగా రూ.10 వేలు అందుకున్నారు. విజేతలను ట్రస్ట్ చైర్మన్ బాదం బాలకృష్ణ అభినందించారు. ఈ ఐదేళ్ల కాలంలో పది వేలకు పైగా అవయవ దాన ప్రతిజ్ఞా పత్రాలు అందజేశారని, జిల్లావ్యాప్తంగా వంద అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ విజయలక్ష్మి, కోశాధికారి డేగల చంద్రశేఖర్ (రమేష్), జేఎన్‌టీయూ లియో ప్రెసిడెంట్ ఆకర్ష, ఏఆర్ మోహనరావు, శ్రీమన్నారాయణ, కో ఆర్డినేటర్ జి.స్వాతి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు